# టెండయుశరీ వోతేటి

**అది రాత్రి పది,**

మామూలుగా అయితే పడుకునే సమయం.

ఇవాళ మామూలుగానే ఉంది కాని....మా ఆవిడదగ్గరనుండే వీస్తోంది డేంజరస్ గాలి.

ఆఫీసునుండి వచ్చిందగ్గరనుండి చూస్తున్నాను.. ఏమిటో మరీ మర్యాద చేసేస్తోంది.

కొంపదీసి మళ్ళీ అడగదుకదా—తెల్ల గద్వాల చీర.

రానే వచ్చింది మాఆవిడ.

'కాఫీ'... అబ్బో నాకు పడుకోబోయే ముందర కాఫీ ఇష్టం. అదిసరే కాని సస్పెన్సు ఏదో చంపక చెపిల పోలా....

"నిద్రొస్తోంది, సీతా" అన్నాను.

"పడుకోండి" రక్కున సమాధానం.

అమ్మయ్య అన్పించింది. నడుం వాల్చాను. భార్య చీర అడుగుతుందేమో అనికూడా భయపడి చచ్చే రోజలొచ్చాయి.

'ఏమండీ'

"ఊ ."

"మిమ్మల్నొకమాటడగనా !"

"ఏమిటి"

"ప్రతినెలా వాయిదా వేస్తున్నారు.... కనీసం ఈనెలయినా తెల్లగద్వాల చీర తెండీ" మారాంగా అడిగింది.

"చూద్దాంలే"

"ఈనెల అత్తయ్యగారు డబ్బు పంపక్కర్లేదని రాసారు. ఇప్పుడు కొనకపోతే తర్వాత కుదరదు-ఆపైన మీ యిష్టం"

అటు తిరిగి పడుకుంది.

పాపం ఎన్నిసార్లడిగిందని అనకూడదు గాని తప్పు...కొత్త డబ్బుమిగిలినప్పుడల్లా వేరే ఏదో వస్తుంటాను ఇవాళేగా జీతాలొచ్చింది, రేపు తేవాలి నిద్రముంచుకొచ్చింది.

ఆఫీసు టైమైంది. 'నే వస్తాను సీతా' అన్నాను .

'సరే' అని టాటా చెప్పింది.

నేను స్కూటరు స్టార్టు చేసుకుని ఆఫీసు కెళ్ళాను.

నా గదిలో కూర్చున్నాను ఎదురుగా ఉందా ఫైలు. ఓపెన్ చేశాను. చాలానే ఉన్నాయే కొటేషన్లు! దాదాపు ఆరు దాకా ఉండచ్చు.

చూస్తున్నాను.

పన్నెండున్నర అయి ఉండచ్చు.

ఫ్యూను వచ్చి రామారావుట వచ్చారు అని చెప్తే లోనికి పంపమన్నాను... మనిషి అందగాడు....బాగా డ్రస్ చేసుకున్నాడు. ఎగాదిగా చూశాను.

"యస్, వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ" అడిగాను.

వచ్చి కూచున్నాడు.

"హైదరాబాదు వేర్ హౌస్ టెండరు పని మీద వచ్చాను"

"అలాగా—మీరుకూడ అప్లయి చేశారా"

"ఔనండి....దయచేసి దానిని మాకొచ్చేటట్టు చూడాలి"

"మీ కొటేషన్ నచ్చితే అది మీకే ఇవ్వబడుతుంది"

"థాంక్యూ....వస్తాను సార్"

వెళ్ళిపోయాడు.

మళ్ళీ పనిలో మునిగిపోయాను. లంచ్ అవరై పోయింది. దాదాపు మూడున్నర కావస్తోంది. ఆకలి నకనక లాడుతోంది. ఫైలు మూసేసి బీరువాలో పడేసి....లంచ్ కి బయలుదేరాను. ఆలోచిస్తూ నడుస్తున్నాను హోటల్ సిద్ధార్థ కేసి.

ఎవరో వెనకనుండి పిలిచినట్లయింది. ఎక్కడో చూసినట్లుంది. గుర్తు రావటం లేదు. "నేనేనండీ" గొంతు గుర్తుకొచ్చింది. రామారావే....పొద్దున్న వచ్చాడు.

"ఏమిటి" ప్రశ్నార్థకంగా చూసేను.

"అదేనండి. .. టెండరు....

"ఏం చెయ్య మంటారు?" నడుస్తూనే అన్నాను.

"మాకు వచ్చేలా చూడమని ప్రార్థిస్తున్నాం సార్!

హోటలు వచ్చింది. అతనూ నాతో నడుస్తున్నాడు. నేను మేడమీదకి నడవబోయాను.

"రండి పికాక్ లో కెళదాం"

"పైనే బావుంటుంది"

"లేదుసార్...కింద ఎయిర్ కండిషన్డ్"

"వద్దులెండి .... నాకది పడదు పైగా నిమోనియా రావచ్చు"

"ఫరవాలేదండి... పెద్దలోకు....ఎయిర్...

మాటవినకుండా నేను మేడ మెట్లెక్కడం మొదలెట్టాను. అతనూ మాటాడేసి నాతో వచ్చాడు. ఇద్దరం ఒక టేబులు దగ్గరే కూచున్నాం. అంత రష్‌గా లేదు. సర్వర్ వచ్చాడు. అతనే అన్నాడు.

"రెండు మసాలా దోశా"

నేను మాట్లాడలేదు.

"మా సంగతి చెప్పారు కాదు"

"ఇది హోటలు"

"అలా అనకండిసార్ ....... దేశంలో ఎన్నో కీలకమైన నిర్ణయాలు హోటళ్ళలోనూ....బార్లలోనూ జరుగుతుంటాయి... అందునా సాధారణంగా రాత్రి"

"కాని నా నిర్ణయాలు పదిన్నరనుంచి ఐదు వరకూ ఆఫీసులోనే జరుగుతాయి" దోసెలొచ్చాయి, తింటున్నాం. చాలా చిరాగ్గా ఉంది. ముక్కూ, మొహం తెలియని వాడు వెంటపడి మాట్లాడడం నాకు నచ్చలేదు.

"మీకేం కావాలో అడగండి...."

"నేను కాఫీ తాగుతాను"

"రెండు కాఫీ....నేనడిగింది అదికాదు సార్... మీరు మాకు టెండరు ఇవ్వడానికి మీకేం కావాలో.. .అని" కాఫీలొచ్చాయి.

"నాకేం అక్కర్లేదు....అది న్యాయంగా ఎవరికి రావాలో వాళ్ళకే వస్తుంది"



"అలా అనకండి....అది మాకే ఇవ్వండి. పదివేలిస్తాం"

లేచి టక్కున బిల్లు తీసుకున్నాను.

"మొదటిసారి యిలా అన్నా....మరో సారి ఇలాంటి తప్పుడుమాటలు నాతో మాట్లాడకండి...."

నేనే లేచి బిల్లుకట్టి బయటికి వచ్చాను. అతనేంచేసాడో చూడాలన్పించలేదు.

ఆఫీసు కెళ్ళాలన్న మాటేగాని.... విసుగ్గా ఉంది. కానేపు కూచునేసరికి టైమయిపోయింది.

బయటికి వచ్చాను. స్కూటరు స్టార్ట్ చేస్తుంటే జ్ఞాపకం వచ్చింది. సీత తెల్లచీర

........

"పెద్దవాణ్ణమ్మా! నామాట కాదనొద్దు. అవునమ్మా నిన్నెప్పుడో చిన్నప్పుడు చూసాను....మీ నాన్నా నేనూ కలిసి తిరిగే వాళ్ళం...మీ అమ్మకూడా నన్నుచాలా అభిమానించేది."

"ఉండండి తాతాయిగారు .... కాఫీ తెస్తాను...."

"వద్దమ్మా ఇప్పుడే తాగానుగా.... చూడమ్మా....అల్లుడొచ్చే సమయం అయింది....నేను చెప్పిన మాటలు మరిచి




పోకేం. నేను వెళతానమ్మా"

"ఆయనొచ్చేవరకూ ఉండండి"

"వద్దమ్మా... మీ ఆయనసలే కోపిష్టి."

"ఏం పరవాలేదు లెండి. నేను న్నాగా"

"అదేనమ్మా నాధైర్యం. ఎలాగో అలాగు మాకు ఆ కొండరిప్పిస్తివా... నీకెంతో కృతజ్ఞుణ్ణయి ఉంటాను."

"ఛ ఛ అదేం మాటలు బాబాయిగారు మా ఆయన నామాట కాదనరు. నేను చెప్పానంటే, పట్టు పట్టానంటే ఏదైనా చేసి తీరాల్సిందే."

"ఏమోనమ్మా. నీమీదే నా ఆశంతా వస్తానమ్మా - అన్నట్టు నువ్వు పొద్దున్న తెల్లగద్వాల చీర కట్టుకోవాలని కోరికగా ఉందని చెప్పావు. ఇంద. ఈ పాకెట్టు ఉండనియ్యమ్మా!"

"ఏమిటి తెల్ల గద్వాల చీర... వద్దు బాబాయిగారు"

"అలా అనకమ్మా. నీ తండ్రిలాంటి వాణ్ణి... కాని కాస్త ఆ కొందరు సంగతి చూసిపెట్టమ్మా"

సీత మాట్లాడలేదు. నిర్ఘాంతపోయింది.

ఆ పెద్దమనిషి వెనక్కి [illegible]గాను, గుమ్మం దగ్గరికి రాగానే....

నేనొచ్చి అప్పుడే పది నిమిషాలయిందని ఆయనకి తెలియదు. నన్ను తప్పించుకు పోబోయాడు.

"ఆగండి" నా కంఠం ఖంగుమన్నట్టు నాకే అనిపించింది.

ఆయన చెయ్యి పట్టుకు లాక్కెళుతూ నా చేతిలోని పాకెట్‌ని సోఫాలోకి విసిరేసాను. అది కింద పడింది. సీత చేతిలో పాకెట్ లాక్కుని ఆయన చేతిలో పెట్టేసి

"గెటవుట్" అన్నాను.

ఆయన అది తీసుకుని వెళ్ళిపోయాడు.

నేను తిరిగి సీతకేసి చూసాను.

సీత నవ్వింది.

నే తెచ్చిన పాకెట్ చిరిగి అందులోని తెల్ల గద్వాల చీరకూడా అంత నిష్కల్మషంగానూ నవ్వింది.

**Edited & Published by V. Leelavathy Raghavaiah, at 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 020**